క్లుప్తంగా

'బీసీలను విస్మరించిన బీజేపీ'

దేవరుప్పుల : బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో బీసీలను విస్మరించిందని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్ విమర్శించారు. పార్టీ స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మతం పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టడమే బీజేపీ నైజం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

రాములోరి చిత్రపటం ఆవిష్కరణ

చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామంలో బుధవారం రాములోరి కల్యాణంలో భాగంగా స్వామివారి నిజరూప చిత్రపటాలను అర్చకులు ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి సేవా ట్రస్ట్ బాధ్యుడు జూలూరి రాజు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి


ఉప్పలయ్య (ఫైల్)

రఘునాథపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని లక్ష్మీతండా శివారు రామచంద్రగూడేనికి చెందిన మేకల ఉప్పలయ్య (58) హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు జామున మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం .. ఈ నెల 14న రామచంద్రగూడెం గ్రామానికి చెందిన మేకల ఉప్పలయ్య అదే గ్రామానికి చెందిన వొట్టెం మహేందర్‌తో కలిసి ద్విచక్రవాహనంపై పని నిమిత్తం మాధారం మీదుగా రఘునాథపల్లికి వెళ్తున్నాడు. దాసన్నగూడెం క్రాస్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో అదే సమయంలో రఘునాథపల్లి నుంచి ఖిలాషాపూర్ వస్తున్న కారు, బైక్ ఎదురెదురుగా వేగంగా ఢీ కొన్నాయి. దీంతో బైక్‌పై ఉన్న ఉప్పలయ్య, మహేందర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి వారిని వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో ఉప్పలయ్య తలకు బలమైన గాయాలుకాగా, మహేందర్ కాలు, చేయి విరిగింది. ఉప్పలయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో అదే రోజు హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మితో పాటు కుమారులు మధు, కర్ణాకర్ ఉన్నారు. మృతిడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.నరేష్ తెలిపారు.

వెంకటాద్రిపేటలో..

చిల్పూరు: అప్పులు తీర్చలేక మంగళవారం క్రిమి సంహారక మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన నాగారపు సుభాష్ (40) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన సుభాష్‌కు ఎకరం వ్యవసాయ పొలం ఉంది. దీనికి తోడు మరో 4ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఇటీవల వ్యవసాయానికి సాగునీరు అందక పోవడం, పెట్టుబడుల కోసం అప్పులు చేసినా పంట చేతికి రాకపోగా రూ. 6 లక్షలు అప్పు అయింది. అప్పు తీర్చే మార్గం లేక మంగళవారం ఇంట్లో క్రిమిసంహారక మందుతాగాడు. కుటుంబ సభ్యులు గమనించి 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య కోమళ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..


భిక్షపతి (ఫైల్)

దేవరుప్పుల: శుభ కార్యక్రమానికి వెళ్లి స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పొందిన ఘటన రామచంద్రాపురం శివారులో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై ఎస్.చెన్నకేశవులు కథనం ప్రకారం.. మండలంలోని మాధాపురానికి చెందిన చేనేత కార్మికుడు, చిరు బట్టల వ్యాపారి మాచర్ల భిక్షపతి(45) టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై రామచంద్రాపురంలో ఓ శుభకార్యక్రమానికి వెళ్లారు. మధ్యాహ్నం స్వగ్రామానికి తిరిగి వస్తుండగా రామచంద్రాపురం శివారులో వాహనంతో అదుపు తప్పి పడిపోయాడు. ఈ సంఘటనలో తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం పొందాడు. మృతుడి భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఇనుపచువ్వ కంట్లో దిగి వృద్ధుడి..

నర్మెట : ప్రమాదవశాత్తు కిందపడగా ఇనుప చువ్వ కంట్లో దిగి వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండలంలోని బొమ్మకూర్‌లో బుధవారం జరిగింది. ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్ కథనం ప్రకారం.. జనగామకు చెందిన వంగాల ఐలయ్య(85) సమీప బంధువు మరణించడంతో మంగళవారం భార్య కనకలక్ష్మితో కలసి నర్మెటలోని బొమ్మకూర్ గ్రామానికి వచ్చాడు. అంత్యక్రియలు ముగిసే సరికి రాత్రి కావడంతో మనవరాలు గౌడుగు కవిత ఇంట్లో నిద్రపోయాడు. ఈక్రమంలో తెల్లవారు జామున మూత్ర విసర్జనకు వెళ్లగా అక్కడే కింద పడిపోవడంతో బాత్‌రూం పక్కనే మెట్లకు ఉన్న ఇనుప చువ్వ కుడి కంట్లో గుచ్చుకుంది. దీంతో తీవ్రంగా గాయపడిన ఐలయ్యను 108 వాహనంలో జనగామ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. కాగా మృతుడి భార్య కనకలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వైభవంగా రాములోరి కల్యాణం

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర ఆలయంలో మంగళసూత్రం చూపుతున్న అర్చకులు


దేవరుప్పుల: చిన్నమడూరులో కల్యాణంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


జనగామ: గుండ్లగడ్డలో..


జనగామ: మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్


నర్మెట: మచ్చుపహాడ్‌లో..



జనగామ: మూలబావి సీతారామ ఆలయంలో..

శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయాలు, పలు కల్యాణ మండపాల వద్ద దాతలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, యశస్వినిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, డాక్టర్ పి.సుగుణాకర్ రాజు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, ప్రజాప్రతినిధులు, విగ్రహదాతలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కొడకండ్ల: కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు


జనగామ: సంతోషిమాత ఆలయంలో..


బచ్చన్నపేటలో..


నర్మెట: కల్యాణంలో పాల్గొన్న భక్తులు


స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండలో కడియం కావ్య చేతికి కంకణం కడుతున్న అర్చకులు


రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..


జనగామ: మార్కండేయ ఆలయంలో


జనగామ: బాలాజీనగర్‌లో..


జనగామ: సంజయ్‌నగర్‌లో...


జనగామ: పూజ చేసుకున్న సీఐ, ఎస్సై


జనగామ: ధర్మశాలలో..


లింగాలఘణపురం: నవాబుపేటలో..


జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ)లో..


రఘునాథపల్లి: పట్టు వస్త్రాలతో వెళ్తున్న జీపీ కార్యదర్శి కవిత, ఎంపీటీసీ ఉష


చిల్పూరు: పట్టు వస్త్రాలతో శ్రీధర్‌రావు దంపతులు


స్టేషన్‌ఘన్‌పూర్: తలంబ్రాలతో చైర్మన్ తదితరులు


చిల్పూరు: విగ్రహాలను తీసుకొస్తున్న బాపురాజు


బచ్చన్నపేట: ఎద్దుగూడెంలో..

కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు


స్టేషన్‌ఘన్‌పూర్: అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్‌సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు తెలంగాణ విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఘన్‌పూర్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో అవగాహన కల్పించారు. స్థానిక ఎస్‌ఎస్‌కే ఆస్పత్రిలో అగ్నిప్రమాదాలపై ఆస్పత్రి సిబ్బందికి, పేషెంట్ల బంధువులకు డెమో, కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ ప్రమాదం జరిగితే చేపట్టాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. డాక్టర్ అజయ్, అగ్నిమాపక సిబ్బంది లింగయ్య పాల్గొన్నారు.

తక్షణమే స్పందిస్తే ఆస్తి నష్టం తగ్గింపు

పాలకుర్తి టౌన్: జాతీయ అగ్నిమాపక భద్రతా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పాలకుర్తి అగ్నిమాపక కేంద్రం ఫైర్ అధికారి సీహెచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పి కిరణ్‌కుమర్, జి శ్యాంసుదర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ధ్వజస్తంభం ఊరేగింపు

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లోని శివాలయంలో పునఃప్రతిష్ఠాపాన కోసం తీసుకొచ్చిన ధ్వజస్తంభానికి అలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి భక్తి శ్రద్ధలతో బుధవారం రాత్రి ఊరేగింపు నిర్వహించారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీల వరకు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయన నిర్వాహకులు తెలిపారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీ

పాలకుర్తి: పాలకుర్తి నుంచి కొడకండ్ల వెళ్తున్న వాహనాలను ఏసీపీ అంబటి నర్సయ్య పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీ నిర్వహించారు. సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు సాయి ప్రసన్న కుమార్, శ్రావన్ కుమార్,లింగారెడ్డి,హుస్సేన్ ఉన్నారు.

నర్మెట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రహదారుల వెంట కేంద్ర బలగాల సహాయంతో స్థానిక పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. స్థానిక ఎస్సై శ్రీకాంత్ బుధవారం సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు.

'చామల గెలుపునకు కృషి'

తరిగొప్పుల: కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆ దిశగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పార్టీమండల శాఖ అధ్యక్షుడు వగల బోయిన యాదగిరి కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రయ్య, లూకా, వీరన్న, శ్రీనివాస్, పోషయ్య, ఎర్ర సిద్దులు, పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడికి నివాళి


జనార్దన్‌రెడ్డి (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: పాంనూర్ గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు, బీజేపీ వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి తండ్రి ఇనుగాల జనార్దన్‌రెడ్డి(94) మంగళవారం రాత్రి మృతిచెందాడు. ఆయనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్, రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్, బొజ్జపల్లి సుభాష్, చిలుక విజయరావు తదితరులు జనార్దన్‌రెడ్డి భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు.

మధుయాష్కీని కలిసిన నాయకులు

కొడకండ్ల: తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీని బుధవారం బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మగాని విక్రం గౌడ్, క్రాంతికుమార్, అరవింద్‌గౌడ్ కలిశారు. మధుయాష్కీ తల్లి అనసూయ మృతి చెందిన నేపథ్యంలో వారు ఆయనను కలిసి సంతాపాన్ని తెలిపారు.

హత్య కేసులో ముగ్గురి అరెస్ట్

జనగామ రూరల్ : పట్టణంలోని బాణాపురం ప్రాంతానికి చెందిన బోయిన భాస్కర్‌ను విచక్షణరహితంగా కర్రలతో కొట్టి అతడి మృతికి కారకులైన ముగ్గురు నిందితులను బుధవారం అరెస్ట్ చేసినట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. ఈనెల 13వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా బుధవారం మధ్యాహ్నం యశ్వాంతాపూర్ ఎల్లమ్మ దేవాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అనంతరం వారిని విచారించగా నేరం ఒప్పుకోగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపామని సీఐ పేర్కొన్నారు.

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



రఘునాథపల్లి: మాధారంలో తాటిచెట్టు పైనుంచి పడి మరణించిన గీత కార్మికుడు బూరుగు భిక్షపతి (60) కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం నాయకులతో గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. నాయకులు కుర్ర రాజుగౌడ్, బాల్నె రాజయ్య, ఉమ్మగోని నర్సయ్య, బాల్నె రవి, బాల్నె శ్రీనివాస్, బూరుగు శంకరయ్య, చిన్న సోమయ్య, ఉమ్మగోని లక్ష్మయ్య, పరశరాములు తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రం ప్రారంభిస్తున్న సూర్యకాంతం

పాలకుర్తి టౌన్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలంలోని ముత్తారంలో గజ్జి సూర్యకాంతం, ప్రమీల దంపతులు బుధవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమ రంగయ్య, గ్రామస్తులు మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీపతిపల్లిలో...



చిల్పూరు: శ్రీపతిపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలోని బస్‌స్టాప్ వద్ద బుధవారం పొలబోయిన రాజు–రజిత దంపతులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎండల దృష్ట్యా ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాధవి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులపై భారం మోపుతున్న ప్రభుత్వాలు


బచ్చన్నపేట: ప్రచారం చేస్తున్న వెంకటేష్


తరిగొప్పుల: మాట్లాడుతున్న ధర్మ భిక్షం

బచ్చన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టానుసారంగా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతున్నాయని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోని మండలంలోని లింగంపల్లిలో ఆ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ. జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తాడూరి వెంకటమ్మ, తాడెం రాములు, జంగ పోశయ్య, బలరాములు, పొన్నాల రాజవ్వ, నర్సింహులు, రాములు, రుక్కవ్వ, గున్నమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి

తరిగొప్పుల: బడుగు బలహీన వర్గాలకోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్న సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని పార్లమెంట్ ఎన్నికల ఉమ్మడి మండలాల ఇన్‌చార్జ్ ధర్మభిక్షం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తరిగొప్పులలో పార్టీశ్రేణులతో కలసి ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. పురజ్ఞాపురం నర్సింహులు, అంజన్న, బిక్షపతి, ఎల్లయ్య పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి


యువతకు సూచనలిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

కొడకండ్ల: యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా బుధవారం ఏడునూతుల గ్రామంలో ఎస్సై బండి శ్రావణ్‌కుమార్‌తో కలిసి యువతకు అవగాహన కల్పించారు. పోటీ పరీక్షలకు సరైన రీతిలో తర్ఫీదు కావాలని, లైసెన్స్‌లు లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని, రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని, నిబంధనలు ఉల్లంగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని యువతకు సీఐ అన్నారు. అనంతరం యువకులతో కలిసి సీఐ వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో పీసీ రాజు, పీఈటీ శ్రీనివాస్, యువకులు సునీల్, నితిన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'మూడోసారి మోదీని ప్రధాని చేయండి'


ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయికులు

నర్మెట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించి మూడోసారి మోదీని ప్రధానమంత్రిని చేయాలని బీజేపీ దళిత మోర్చామండల అధ్యక్షుడు బిర్చాల కొంరెళ్ళి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అమ్మాపురంలో పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డా. బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రపంచ దేశాలసరసన భారత్‌ను నిలిపిన ఘనత మోదీకే దక్కిందని అన్నారు. ఎర్రా భాస్కర్, గంగం రాంరెడ్డి, ఎర్రబోతుల బన్ని, వైద్యం సుధాకర్, చంద్రారెడ్డి, శివారెడ్డి, బ్రహ్మచారి, సన్నపురి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పార్టీ పూర్వవైభవానికి పాటుపడుదాం..



దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం కార్యకర్తలు పాటుపడాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కామారెడ్డిగూడెం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు తీసిపోకుండా పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలన్నారు.